



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబరు 17, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్‌ఎఫ్‌సీ

**సీఎం రేవంత్ రెడ్డి .. రామోజీరావు 89వ జయంతి సందర్భంగా ఎక్సలెన్స్ అవార్డులు**

**ప్రత్యేక అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు , గవర్నర్ జిష్ణుదేవ్, ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, బండి సంజయ్ తదితరులు హాజరు**

**తెలుగు సినిమాకు ఆర్‌ఎఫ్‌సీ అందించిన సేవలను ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్న సీఎం**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో జరిగిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు–2025 కార్యక్రమం రామోజీరావు 89వ జయంతిని పురస్కరించుకుని విశిష్టంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రామోజీ ఫిల్మ్ సిటీని రాష్ట్రానికి "నాలుగో అద్భుతం"గా వర్ణిస్తూ ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా అనేక మంది ప్రముఖులు రామోజీరావు విజన్‌ను, ఆయన నిర్మించిన సామ్రాజ్యాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ మహేశ్ వర్మ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి,

(మిగతా 2వ పేజీలో)





## మహిళా సమానత్వం- రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశప్రగతి

**::: సీజేఐ గవాయ్:**

**ప్రతి రంగంలో మహిళల పెరుగుతున్న వంతు దేశ పురోగమనానికి స్పష్టమైన సూచన**

**సమాన హక్కులు, న్యాయ పరిరక్షణ, రాజ్యాంగ సవరణల ప్రాధాన్యాన్ని ముఖ్యంగా రేఖాంకనం**


అమరావతి: భారత సమాజంలో మహిళల స్థానం వేగంగా బలపడుతుందని, అన్ని రంగాల్లో వారు సాధిస్తున్న విజయాలు దేశ అభివృద్ధికి ప్రతిబింబమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా న్యాయ వ్యవస్థలో

(మిగతా 2వ పేజీలో)

## హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు**

**మతం మారినవారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి**





## బిసి హక్కులెదురైతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం

**సమాజాన్ని అవమానిస్తే పెద్దఎత్తున పోరాటం తప్పదు**

**స్థానికంకు ముందు కోటా పెంపుపై నిర్ణయం కావాలి**

**ప్రధాని సమక్షంలో అన్ని పార్టీలతో చర్చ అవసరం**

**బిసిల వాటాను చట్టబద్ధంగా మాత్రమే నిర్ధారించాలి**

**తొలి డిసెంబర్‌లో జాతీయ రాజధానిలో విస్తృత ముట్టడి**

**సామాజిక సమానత్వ రన్‌లో నేతల ఘాటైన వ్యాఖ్యలు**

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుగా బిసిల వాటా సవరణపై స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించాలని సమాజ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. కోటాలో పెంపు లేకుండా ప్రక్రియను వేగంగా ప్రారంభిస్తే బిసిల ఆగ్రహం తీవ్రమవుతుందని స్పష్టం చేశారు. హక్కుల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు (మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు



## సంక్షేమ కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం నడుపుతున్నాం

### గ్లోబల్ సమ్మిట్-2025 సిద్ధతపై భట్టి విక్రమార్క సమీక్ష



కందుకూరు, నవంబర్ 16 : కాంగ్రెస్ పాలన ప్రారంభమైన రెండేళ్లలోనే రాష్ట్ర పరిపాలన సామూహిక సంక్షేమాన్ని కేంద్ర బిందువుగా తీసుకుని సమగ్ర అభివృద్ధిని ప్రతిఫలించే విధంగా పనిచేసిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 2047 నాటికి తెలంగాణ ఎలా రూపుదిద్దుకోబోతుందన్న అంశాలను ప్రతిబింబించే 'రైజింగ్ విజన్ డాక్యుమెంట్'ను అంతర్జాతీయ వేదికకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధమైందని ఆయన తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను శ్రద్ధగా పూర్తి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్కాన్‌పేటలో ఏర్పాటుచేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాంగణాన్ని ఆయన ఆదివారం పరిశీలించి బాధ్యాధికారులకు పలు మార్గదర్శకాలు అందించారు. తర్వాత భట్టి విక్రమార్క మాట్లాడుతూ, 2047 నాటికి రాష్ట్రం ఏ దిశగా సాగాలి, ప్రజలకు అవసరమైన మార్పులు ఏవి అన్న విషయాలను సమ్మిట్‌లో స్పష్టంగా వివరించనున్నట్లు చెప్పారు. ఈ మహాసభ నిర్వహణకు అనువైన నాలుగు ప్రాంతాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ఫ్యూచర్ సిటీతో పాటు హైటెక్ సిటీ, గచ్చిబౌలి, దుండిగల్ ప్రాంతాలు కూడా ప్రతిపాదనల్లో ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ సమావేశానికి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నామని, హైదరాబాద్ పరిశ్రమల ఏర్పాటు కోసం అత్యుత్తమ అవకాశాలను కలిగి ఉందని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## ఐబొమ్మ, బప్పంటీవీ బంద్




**తెలంగాణ పోలీసుల ఆపరేషన్‌తో కుప్పకూలిన పైరసీ నెట్‌వర్క్**

**ప్రముఖ పైరసీ సైట్ల మూసివేతకు కారణమైన ఇమ్మడి రవి అరెస్టు**

**సినీ నిర్మాతల ఫిర్యాదులపై ప్రత్యేక దర్యాప్తు వేగవంతం**

## 2028లోనే భారత చంద్రయాన్-4

ఏడాది లోపే ఏడు కీలక లాంచింగ్‌లకు ఐఎస్ఆర్వో సిద్ధత

2035 నాటికి భారత స్వంత అంతరిక్ష కేంద్రం లక్ష్యం

2040లో చంద్రుడిపై భారతీయుల అడుగులు పెట్టే ప్రణాళిక





## నా సోదరిని అవమానిస్తే ఊరుకోను

**::: తేజ్ ప్రతాప్ యాదవ్**

లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు

రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన

చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్

కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక

సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు

ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు

# మహిళా సమానత్వం- రాజ్యాంగ మార్గదర్శకత్వంలో దేశప్రగతి



మహిళల భాగస్వామ్యం పెద్దఎత్తున పెరుగుతూ ఉండటం సమాన అవకాశాల సూచికగా నిలుస్తుందని చెప్పారు. దిగువ కోర్టుల్లో మహిళా న్యాయాధికారులు 60%–%70% ఉన్న పరిస్థితి దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ దిశల్లో జరుగుతున్న మార్పులకు నిదర్శనమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పాల్గొన్న సీజేఐ గవాయ్ ప్రధానోపన్యాసం చేశారు. ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకున్నప్పుడే న్యాయం పొందగలరని స్పష్టం చేశారు. ప్రాథమిక హక్కులకు భంగం కలిగిన వేళ కోర్టులను ఆశ్రయించే అధికారం రాజ్యాంగం ఇవ్వడం ప్రజాస్వామ్య బలం అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై అంబేడ్కర్ అభిప్రాయం గురించి మాట్లాడిన గవాయ్, ఆయన దాన్ని ఒక స్తబ్ధ పత్రంలా చూడలేదని, కాలానికి అనుగుణంగా మార్పులు జరగాలని ఆశించారని గుర్తుచేశారు. అందుకే పరిస్థితులు మారినప్పుడల్లా అవసరమైన సవరణలు చేయడం కొనసాగుతోందని చెప్పారు. జస్టిస్ గవాయ్ రాజ్యాంగం ప్రతి వ్యవస్థకు తన పరిధులు స్పష్టంగా నిర్దేశించిందని చెప్పారు. ఒక వ్యవస్థ మరొకదానిలో జోక్యం చేసుకుంటే ప్రజాస్వామ్య నిర్మాణం విచ్ఛిన్నం అవుతుందని హెచ్చరించారు. అణగారిన వర్గాలకు ఈ దేశంలో ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశం రావడం రాజ్యాంగ దృష్టి వల్లేనని పేర్కొన్నారు. ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేఆర్ నారాయణన్, రామ్‌నాథ్ కోవింద్, బాలయోగి వంటి నాయకుల ఉదాహరణలు ఇచ్చారు. చిన్నచిన్న వర్గాల నుంచి కూడా దేశ నాయకత్వం వచ్చిందంటే అది రాజ్యాంగ శక్తి అని అన్నారు. తాను పుట్టిన మహారాష్ట్రలోని అమరావతి నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రావడం యాదృచ్ఛికమని, సీజేఐగా అయ్యాక మొదట అక్కడికే వచ్చానని, పదవీ విరమణ దశలో మళ్లీ అదే చోట నిలబడటం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంబేడ్కర్ దృష్టిలో సమానత్వం కేవలం పత్రాల్లో ఉండకూడదని, అది నిజ జీవితంలో ప్రతిఫలించాలనే ఆలోచన ఎంతో గొప్పదని గవాయ్ అన్నారు. ఒక ఉన్నతాధికారుల కుటుంబం పిల్లలకు లభించే విద్యా అవకాశాలు ఒక పేద రైతు బిడ్డకు దొరకవని, అందుకే రిజర్వేషన్లలో క్రిమిలేయర్ భావనను తన తీర్పులో ప్రాధాన్యంగా పేర్కొన్నానని చెప్పారు. సావిత్రీబాయి పూలే, జ్యోతిరావు పూలే మహిళా హక్కుల కోసం చేసిన పోరాటం గురించి కూడా స్మరించారు. దేశ అభివృద్ధి కోసం న్యాయ, సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం అనివార్యం అని, ఇది మరింత విస్తరించడానికి మనందరం కట్టుబడి ఉండాలని సీజేఐ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలం పెరగాలంటే ఇంకా అనేక చర్యలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ, రాజ్యాంగం దేశ సమగ్రతకు ప్రతీక అని, దశాబ్దాలుగా మనం సాధించిన మైలురాళ్లు గర్వకారణమని తెలిపారు. అణగారిన వర్గాలకు అనేక రక్షణలు కల్పించడం రాజ్యాంగ విశిష్టత అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ జస్టిస్ గవాయ్ మానవతా విలువలను ఆచరిస్తూ సమానత్వాన్ని అమలు చేసే గొప్ప న్యాయమూర్తి అని అన్నారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ, మీడియా అనే నాలుగు స్తంభాల వల్లే భారత ప్రజాస్వామ్యం శక్తివంతంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అదనంగా అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కలిగినీడి చిదంబరం కూడా మాట్లాడారు.

# 2028లోనే భారత చంద్రయాన్-4

ఏర్పాట్లు పూర్తయినట్లు పేర్కొన్నారు. చంద్రయాన్-4 మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని నారాయణన్ చెప్పారు. ఇది భారత చంద్ర అన్వేషణలో కీలక దశగా నిలుస్తుందని అన్నారు. 2028లో ఈ చంద్రయాత్రను నిర్వహించడానికి లక్ష్యం నిర్ణయించినట్లు వెల్లడించారు. జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీతో కలిసి లూపెక్స్ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాకెట్ తయారీ సామర్థ్యాన్ని మూడింతలు పెంచేందుకు చర్యలు మొదలయ్యాయని తెలిపారు.

**మానవ సహిత అంతరిక్ష ప్రణాళికలు**

స్వదేశీ అంతరిక్ష కేంద్రం (ఇండియన్ స్పేస్ స్టేషన్) నిర్మాణం దిశగా కూడా భారత్ ముందడుగు వేసిందని నారాయణన్ తెలిపారు. 2035 నాటికి ఇది అంతరిక్షంలో స్థాపించబడుతుందని పేర్కొన్నారు. ఐదు మాడ్యూల్స్‌తో ఉండే ఈ కేంద్రంలో తొలి మాడ్యూల్‌ను 2028లో కక్ష్యలో ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. మానవ సహిత భారత అంతరిక్ష యాత్ర 2027లో జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు 2040 నాటికి భారతీయ వ్యోమగాములను చంద్రుడిపైకి పంపి, సురక్షితంగా భూమికి తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. అంతర్జాతీయ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థలో భారత్ వాటా ప్రస్తుతం 2 శాతం కాగా, 2030 నాటికి దీన్ని 8 శాతానికి పెంచాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 450కి పైగా పరిశ్రమలు, 330కు చేరువైన స్టార్టప్‌లు అంతరిక్ష రంగంలో పాల్గొంటున్నాయని, రానున్న కాలంలో ఈ భాగస్వామ్యం మరింత పెరుగుతుందని అన్నారు.

**చంద్రయాన్-4 లక్ష్యం ఏమిటి?**

చంద్రుడి ఉపరితలం నుంచి మట్టి, రాళ్ల నమూనాలను సేకరించి భూమికి తీసుకురావడమే చంద్రయాన్-4 ప్రధాన ఉద్దేశ్యం. ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనా మాత్రమే ఇలాంటి సాంకేతికత ప్రదర్శించాయి. భారత్ ఈ మిషన్‌ను విజయవంతం చేస్తే ప్రపంచంలో నాలుగో దేశంగా నిలుస్తుంది. లూపెక్స్ ప్రయోగం చంద్రుడి దక్షిణ ధృవ ప్రాంతంలో మంచు రూపంలో ఉన్న నీటిని పరిశీలించడమే లక్ష్యంగా రూపొందించబడింది. చంద్రునిపై మానవ యాత్రను నిర్వహించేందుకు భారత్ ప్రయత్నిస్తుండగా, అమెరికా అర్టిమిస్ కార్యక్రమం, చైనా 2030 చంద్రయాత్ర ప్రాజెక్టలతో ఇదే దిశగా సాగుతున్నాయి.





# హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద కాలిబూడిదైన ఎలక్ట్రిక్ కారు

## పార్కింగ్‌లో ఉన్న కారులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు

**ప్రమాదంలో మరో కారు పాక్షికంగా ధ్వంసం**

**అరగంట శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది**

**ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు**

**ప్రమాద కారణాలపై పోలీసుల దర్యాప్తు ప్రారంభం**

హైదరాబాద్ నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం సమీపంలో ఆదివారం మధ్యాహ్నం ఓ ఎలక్ట్రిక్ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి కలకలం సృష్టించాయి. ఈ అగ్నిప్రమాదంలో కారు పూర్తిగా కాలి బూడిదైంది. మంటల తీవ్రతకు సమీపంలో పార్క్ చేసి ఉన్న మరో కారు కూడా పాక్షికంగా దెబ్బతింది. వివరాల్లోకి వెళితే, నారాయణగూడ పరిధిలోని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్క్ చేసి ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు వ్యాపించాయి. ఇది గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది, సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన కారణంగా ఆ ప్రాంతంలో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాద సమయంలో వాహనంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, సాంకేతిక లోపం ఏమైనా ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న తరుణంలో ఇలాంటి ఘటనలు వాహనదారుల్లో భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి.

# నా సోదరిని అవమానిస్తే ఊరుకోను: తేజ్ ప్రతాప్ యాదవ్ వార్నింగ్

- లాలూ కుటుంబంలో బయటపడ్డ విభేదాలు
- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు రోహిణి ఆచార్య ప్రకటన
- చెల్లి అవమానాన్ని సహించలేనన్న అన్న తేజ్ ప్రతాప్
- కుటుంబాన్ని టార్గెట్ చేస్తే పాతి పెడతానంటూ హెచ్చరిక
- సంకేతం ఇవ్వాలంటూ తండ్రి లాలూకు భావోద్వేగ పిలుపు
- ఆర్జేడీ ఓటమి తర్వాత మొదలైన అంతర్గత కలహాలు



బీహార్ రాజకీయాల్లో కీలకమైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. లాలూ కుమార్తె రోహిణి ఆచార్య రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం కలకలం రేపింది. ఎన్నికల ఓటమిపై ప్రశ్నించినందుకు తనను అవమానించి, ఇంటి నుంచి గెంటేశారని ఆమె ఆరోపించారు. ఈ పరిణామంపై ఆమె సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తన సోదరిని అవమానించిన వారిని "గొయ్యి తీసి పాతి పెడతా" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్జేడీ ఘోర పరాజయానికి గల కారణాలను ప్రశ్నించిన తర్వాత తనను తీవ్రంగా అవమానించారని రోహిణి ఆరోపించారు. తన తండ్రికి కిడ్నీ దానం చేసిన విషయాన్ని అడ్డం పెట్టుకుని, పార్టీ టికెట్ కోసమే అలా చేశానని ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తేజస్వి యాదవ్ సన్నిహితుల ఆదేశాలతోనే ఇదంతా జరిగిందని ఆమె ఆరోపణలు చేశారు. ఈ ఘటనల తర్వాత రాజకీయాల నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించారు. సోదరి ఉదంతంపై తేజ్ ప్రతాప్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. "నాకు జరిగిన అవమానాన్ని నేను భరించాను. కానీ నా సోదరికి జరిగిన అవమానాన్ని సహించలేను. మా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న ద్రోహులను బీహార్ ప్రజలు క్షమించరు" అని హెచ్చరించారు. ఈ క్రమంలో తన తండ్రి లాలూ యాదవ్‌కు భావోద్వేగ పిలుపునిచ్చారు. "నాన్నా, ఒక్క సంకేతం ఇవ్వండి చాలు. ఈ ద్రోహులను ప్రజలే ఖననం చేస్తారు. ఇది పార్టీల పోరాటం కాదు, కుటుంబ గౌరవం, ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసం పోరాటం" అని పేర్కొన్నారు. ఈ కుటుంబ వివాదంపై ఇతర పార్టీలు స్పందించాయి. జేడీయూ దీన్ని "యాదవ్ ఇంట్లో మహాభారతం"గా అభివర్ణించగా, ఆర్జేడీ మాత్రం ఇది కుటుంబ అంతర్గత విషయమని పేర్కొంది. ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత యాదవ్ కుటుంబంలో మొదలైన ఈ అంతర్గత కలహాలు పార్టీ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# తెలంగాణకు నాలుగో అద్భుతంగా ఆర్ఎఫ్‌సీ

రామ్ మోహన్ నాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ తదితర రాజకీయ, పరిశ్రమల, సినీ రంగానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రామోజీ గ్రూప్ సంస్థలు తెలంగాణ గర్వకారణమని అభిప్రాయపడ్డారు. "హైదరాబాద్‌కు చారిత్రక చిహ్నాలైన చార్మినార్, గోల్కొండ కోటలతోపాటు ఆధునిక కాలంలో హైటెక్ సిటీ ఒక అద్భుతం. ఇప్పుడు వాటి సరసన రామోజీ ఫిల్మ్ సిటీ కూడా చేరింది" అని ఆయన పేర్కొన్నారు. రామోజీ ఆశయాలను కొనసాగిస్తూ ఈ అవార్డులను నిర్వహించిన కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధిలో రామోజీ ఫిల్మ్ సిటీ కీలక పాత్ర పోషించిందని ముఖ్యమంత్రి అన్నారు. "ఒకప్పుడు నంది అవార్డులతో పరిమితమైన తెలుగు సినిమా, నేడు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడానికి ఇక్కడి సదుపాయాలు ఎంతో తోడ్పడ్డాయి" అని వివరించారు. ఈనాడు పత్రిక 50 ఏళ్ల ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ, రామోజీరావు తెలుగు ప్రజల జీవితంలో భాగమైపోయారని సీఎం వ్యాఖ్యానించారు. "ప్రతిరోజూ ఉదయం ఈనాడు చదవడం, రాత్రి ఈటీవీ వార్తలు చూడడం అనేవి అనేక కుటుంబాల అలవాటులు అయ్యాయి. రాజకీయవేత్తలకే ఇది ఒక నిత్యకృత్యంగా మారింది" అని తెలిపారు. తనకూడా ఈనాడు, ఈటీవీ అనేవి రోజువారీ జీవితంలో ఒక అసంపూర్తి అయ్యాయని వ్యక్తిగతంగా పంచుకున్నారు. రామోజీరావు ప్రతిరోజూ 18 గంటలు శ్రమించి ప్రతి రంగంలో అగ్రస్థానాన్ని సాధించారని, ఆయన కృషి అనేక మందికి శ్రద్ధ, కట్టుబాటు, నిబద్ధతకు ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు.

# బిసి హక్కులెదురైతే రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం

అన్ని రాజకీయ బృందాలను కలిపి ఢిల్లీ వెళ్లాలని, దీనికి సంబంధించిన తీర్మానాన్ని కేబినెట్ వెంటనే ఆమోదించాల్సిన అవసరం ఉందని బిసి జెఏసి వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయపడ్డారు. అష్టదిక పోరాట ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం "రన్ ఫర్ సోషల్ జస్టిస్"ను విస్తృతంగా నిర్వహించారు. బషీర్బాగ్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ప్రారంభమైన రన్, లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ముగిసింది. ఈ యాత్రలో అనేకమంది బిసి ఉద్యమకారులు పాల్గొని న్యాయ హక్కుల కోసం అంకితభావాన్ని వ్యక్తంచేశారు.

# ఈరోజు మంత్రివర్గ సమావేశం... కీలక నిర్ణయాలపై దృష్టి

42 శాతం కోటాను అమలు చేయడం క్లిష్టంగా మారడంతో రాజకీయ క్యాడర్ల ఆధారంగా ఆ శాతాన్ని ఇవ్వాలన్న ఆలోచన ముందుకు వచ్చింది. అయితే ఈ విషయంపై మంత్రులు విస్తృతంగా చర్చించిన అనంతరం తుది అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది. ఎన్నికల నిర్వహణలో ముందుకు ఎలా సాగాలన్న దానిపై న్యాయనిపుణుల సూచనలు కూడా తీసుకోవాలని సిఎం భావిస్తున్నారు. సమావేశం ఎజెండాను ముందుగానే అందుబాటులో ఉంచాలని సిఎస్ రామకృష్ణారావు సంబంధిత విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక సంస్థల పోలింగ్‌లో బిసిలకు 42 శాతం కోటా కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీఓపై హైకోర్టు స్టే ఇవ్వడంతో నవంబర్‌లో జరగాల్సిన ఎంపిటిసి, జెడ్పీటిసి ఎన్నికలు వాయిదా పడిన విషయం తెలిసిందే.

# హిందువులు ఓటు బ్యాంకుగా మారాలని బండి సంజయ్ పిలుపు

**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంపై కీలక వ్యాఖ్యలు**

**మతం మారినవారు తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని విజ్ఞప్తి**

రాష్ట్రంలోని హిందువులంతా ఏకతాటిపైకి వచ్చి ఓటు బ్యాంకుగా మారాలని కేంద్రమంత్రి బండి సంజయ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం తర్వాత హిందువుల్లో కసి పెరిగిందని, ఇకనైనా మేల్కొని ఐక్యత చాటాలని ఆయన అన్నారు. కూకట్‌పల్లిలో నిర్వహించిన కాపు కులస్తుల కార్తిక వన భోజనాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ముస్లింలకు కొమ్ముకాసే దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. మతం మార్చుకోవడం అంటే దేవుళ్లను మోసం చేయడమేనని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇతర మతాల్లోకి వెళ్లిన వారంతా 'ఘర్ వాపసీ' ద్వారా తిరిగి హిందూ ధర్మంలోకి రావాలని కోరారు. అలా తిరిగి వచ్చేవారి కోసం హిందూ ధర్మ రక్షణ ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని హామీ ఇచ్చారు. హిందువుగా పుట్టడం గర్వకారణమని, హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని బండి సంజయ్ తెలిపారు. పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేస్తున్న ప్రచారం వల్ల ఇతర మతాల్లో చేరిన హిందువుల్లో పునరాలోచన మొదలైందన్నారు. మోసపోయి ఇతర మతాల్లోకి వెళ్లిన వారిని ఆదుకునే బాధ్యత తనదని భరోసా ఇచ్చారు. కులాలు తమ సామాజికవర్గ సంక్షేమం కోసం పనిచేస్తూనే, హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. హిందూ సనాతన ధర్మ రక్షణే తన జీవిత లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఐబొమ్మ, బప్పంటీవీ బంద్

ఏడు రోజుల కస్టడీ కోరుతూ పోలీసులు పిటిషన్ సమర్పించారు. అతడిని అదనంగా ప్రశ్నిస్తే నెట్‌వర్క్ వెనుక ఉన్న ఇతర వ్యక్తుల వివరాలు బయటపడే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. రవిపై నమోదైన నేరాల తీవ్రత వల్ల త్వరగా బెయిల్ వచ్చే అవకాశం కూడా కనిపించడం లేదు. విశాఖపట్నం ప్రాంతానికి చెందిన ఇమ్మడి రవి, తన ఇంటిపేరులోని తొలి అక్షరం 'ఐ'ని తీసుకుని ఐబొమ్మ పేరిట వెబ్‌సైట్ ప్రారంభించాడు. ముంబైలో ఎంబీఏ పూర్తి చేసిన అతడు ఐటీ రంగంలో రెండు సంస్థలకు సీఈవోగా పనిచేశాడు. అనంతరం ఉద్యోగం మానేసి అక్రమ మార్గంలోకి అడుగుపెట్టాడు. హైదరాబాద్‌కు చెందిన యువతిని ప్రేమించి పెళ్లి చేసుకున్న రవి, ఐదేళ్లకు విడాకులు పొందాడు. కుటుంబం నుండి దూరంగా ఉండే సమయంలోనే ఐబొమ్మ కార్యకలాపాలను గోప్యంగా ప్రారంభించాడు. కొత్త సినిమాలు విడుదలైన రోజునే థియేటర్లలో రహస్యంగా చిత్రీకరించి అప్‌లోడ్ చేయించడం అతడి పద్ధతి. ఓటీటీలో వచ్చిన సినిమాలు కూడా హెచ్‌డీగా చేరేవి. ఈ చర్యల వల్ల నిర్మాతలు, ఓటీటీ ప్లాట్‌ఫార్ములు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారు. పోలీసులు నిఘా కొనసాగించడంతో, తెలివిగా 'బప్పం టీవీ' అనే కొత్త వేదికను కూడా ప్రారంభించి అదే పని కొనసాగించాడు. ఐబొమ్మ నిర్వాహకులను పట్టుకుంటామని మాజీ సీపీ ఆనంద్ చేసిన ప్రకటన తర్వాత కేసు మరింత ఉత్కంఠను సంతరించుకుంది. చివరకు నెదర్లాండ్స్ నుంచి తిరిగి వచ్చిన రవిని కూకట్‌పల్లిలోని అతడి నివాసంలో అరెస్టు చేశారు. రవి తరచూ సందర్శించే రెయిన్‌బో విస్టా–ఫేజ్ 2 ఫ్లాట్ విషయాన్ని కూడా పోలీసులు గుర్తించారు.

**"ఎందుకు ఇలా చేశాడో తెలియదు" ౨ రవి తండ్రి**

ఇమ్మడి రవి తండ్రి అప్పారావు, విశాఖపట్నంలో విలేకరులతో మాట్లాడుతూ, కుమారుడు పైరసీ మార్గంలో ఎందుకు నడిచాడో కుటుంబానికి తెలియదని చెప్పారు. తాము సూచించిన పెళ్లిని అంగీకరించకపోవడం, తరువాత హైదరాబాద్ యువతితో వివాహం, చివరకు విడాకులు ౨ ఇవన్నీ జరిగిన తర్వాత రవి పూర్తిగా దూరమైపోయాడని తెలిపారు. ఈ కేసును చట్టం ప్రకారం పోలీసులు చూడడమే మంచిదని వ్యాఖ్యానించారు.

# బీసీలపై రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి లేదు- డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర

### తెలంగాణ బిసి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : బీసీ లకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశంలో ఏ రాజకీయ పార్టీకి చిత్తశుద్ధి లేదని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర గారు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు కు పార్లమెంట్ లో చర్చ జరిపి బిల్లు పెట్టి రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమాన్ని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ స్టాచ్యు, నుంచి ట్యాంక్ బండ్ అంబేద్కర్ స్టాచ్ వరకు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ జేఏసి నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర గారు మాట్లాడుతూ తెలంగాణ లో అన్ని రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసే అంశం పై చర్చ లేవెదీయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు సహకారం అయ్యేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆద్వర్యంలో జరిగిన ఈ రన్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమంలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్,వి.హనుమంత




రావు,గణేశా చారి,తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర,బంగారు ఆంజనేయులు సగర,సంతోష్ సగర,గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ అధ్యక్షులుగా ఎరుకల రాందాస్‌గౌడ్ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులిగా ఎరుకల రామదాసు గౌడ్ ప్రధాన కార్యదర్శిగా దోర్నాల నరేష్ నేత ను గ్రామ పెద్దలు శాశ్వత సభ్యత్వ సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎరుకల రాందాస్ గౌడ్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని నా ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు, దేవాలయ శాశ్వత సభ్యత్వ సభ్యులకు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కొండూరు నరసింహ శర్మ, తాజా మాజీ సర్పంచ్ బక్క స్వప్న శ్రీనాథ్, దేవాలయ మాజీ కమిటీ అధ్యక్షులు దోర్నాల సోమలింగం మాజీ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యమూర్తి, దేవరకొండ కనకచారి, దోర్నాల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్లు బోయిని నరసింహ యాదవ్, బండ్ల శ్రీకాంత్ యాదవ్, బండ్ల మధు యాదవ్, దోర్నాల బిక్షపతి,ముత్యం ప్రకాష్, దోర్నాల భాస్కర్,బాతరాజు సైదులు, చెరుకు రమేష్ గౌడ్, ఎరుకల స్వామి గౌడ్, చెరుకు నరేష్ గౌడ్, బక్క నరేష్, చెక్క శివకుమార్, చీమ కండ్ల మధు, మరియు గ్రామ పెద్దలు,ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

### కల్వకుర్తిలో బీసీ న్యాయ సాధన దీక్ష
### రిజర్వేషన్లను ఎవరిచ్చే బిక్ష కాదు అది మా హక్కు
### కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు చెరుకు మణికంఠ





కల్వకుర్తి, నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- రాష్ట్రంలో బీసీలకు రాజ్యాంగబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని ఉమ్మడి పాలమూరు జిల్లా బీసీ సంఘ0 అధ్యక్షులు చెరుకు మణికంఠ గట్టిగా డిమాండ్ చేశారు. కల్వకుర్తి కేంద్రంగా బీసీ నాయకుడు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆదివారం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట బీసీల న్యాయ సాధన దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకు మణికంఠ మాట్లాడుతూ... రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదు మా రాజ్యాంగ హక్కు అని అన్నారు. దీక్ష ప్రాంగణం బీసీ కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. బీసీకి న్యాయం చేయాలి 42 శాతం మా హక్కు లభించాలి వంటి నినాదాలతో సభ ప్రాంగణం మార్మోగింది. బీసీల రిజర్వేషన్లను రాజకీయాలు, లెక్కలు చూసి నిర్ణయించే కాలం పోయింది. ఇవి ఎవరో ప్రసాదించే బిక్షలు కావు%ొ% రాజ్యాంగం ఇచ్చిన మా హక్కులు. అవి చట్టబద్ధంగా అమలవ్వాల్సిందేఅలాగే రాష్ట్రంలో బీసీల జనాభా 50 శాతానికి పైగా ఉంటే,42 శాతం రిజర్వేషన్ పూర్తిగా న్యాయసమ్మతమని, దీనికి అనుగుణంగానే ప్రభుత్వం విధానాలు రూపొందించాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా బీసీల రిజర్వేషన్ అంశం రాజకీయ హామీలకే పరిమితం అయిందని, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు బీసీల సమస్యలను పక్కన పెట్టేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయని మణికంఠ విమర్శించారు. ముఖ్యంగా విద్య, ఉద్యోగాలు, శాసనసభలో ప్రాతినిధ్యం వంటి అంశాల్లో బీసీలు తీవ్రంగా వెనుకబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంఖ్యలో పెద్దవాళ్ల0 కానీ హక్కుల్లో చిన్నవాళ్లం0 అయ్యే పరిస్థితిని మార్చాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు.

#### బీసీ సంఘాల ఐక్యతే మార్పు తీసుకురాగలదు

దీక్షలో పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా బీసీలు ఒకే వేదిక పై ఐక్యంగా నిలబడితేనే పాలకులు న్యాయం చేయాల్సి వస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో అంతటా బీసీ అవగాహన సమావేశాలు, చైతన్య ర్యాలీలు, మహా సభలను నిర్వహించే నిర్ణయం తీసుకుంటున్నారు.

#### దీక్షకు విస్తృత స్పందన

కల్వకుర్తి కాకుండా పరిసర మండలాల నుంచి కూడా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. బీసీ సంఘాల జెండాలు, నినాదాలు, బానర్లు దీక్ష వేదికను సందడిగా యువత, కాలేజీ విద్యార్థులు, వరకు అందరూ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్, రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ ఠాగూర్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ జిల్లా సభ్యులు రాములు, కొమ్ము శ్రీనివాస్, సదానందం గౌడ్, రాజేందర్ గౌడ్,తెలంగాణ విద్యార్థి సంఘం అధ్యక్షులు భాస్కర్ ప్రజాపతి, రాము యాదవ్, చారగొండ మండల అధ్యక్షులు ఆంజనేయులు,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వంశీ, బిసి మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతపురి అనిల్, పెద్దయ్య, జూపల్లి రాములు,రాజు, పాండు, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు వనబోజనలు....

కొండాపూర్ వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ కాలనీ లో నిర్వహించిన కాపు మరియు మున్నూరుకాపు సంఘాల వనబోజనాలు ఐక్యమత్యాన్ని, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. .కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు మెమంటోలు అందజేసారు. కొండాపూర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలుగా వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కాపు. మున్నూరు కాపు లను ఒకే వేదికపై తీసుకువచ్చి కుటుంబ సభ్యులుగా కలిసి ఉంటున్నామని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని డివిజన్ అధ్యక్షులు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కంటెస్టెంట్ ఎంపీ గాలి అనిల్ కుమార్. శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్. సుప్రజ గ్రూప్ చైర్మన్ టి. ప్రవీణ్ . గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా.కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాఘవరావు. ప్రీతం. కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్. వెంకటరమణ. వెంకటేష్. శ్రీను .చందు. జనార్దన్. సంస్కృతి స్కూల్ చైర్మన్ మంగళారపు లక్ష్మణ్ .తిరుపతి రెడ్డి. విజయ . ఆదిలక్ష్మి.దేవిక. రమా. శ్రీదేవి. మాధవి. కాపు మునురుకాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీలో చేరిన హనుమాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు

#### - గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన - మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోటే బిక్షపతి, ముదుగుల ఉపేందర్, మోటే నరసింహ, వడ్డెరి రాజు, రాజనామా చేసి ఈ రోజు మన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారికీ గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ సింగల్ వెండో చైర్మన్ లు ఎడ్ల సత్తిరెడ్డి, బాల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు జక్కా రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సుబ్బురి రమేష్, బుచ్చాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు అండగా ఉప్పల ట్రస్టు

కల్వకుర్తి, నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆర్మీ ఫిజికల్ అకాడమీ ద్వారా శిక్షణ పొంది ఎస్సై ఉద్యోగాలు సాధించిన సతీష్ రెడ్డి, హేమలతలను ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శాలువాలతో సన్మానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో, కృతజ్ఞతాభావంతో చైర్మన్‌ను కలిసిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ అండతో అవకాశాలను అందిపుచ్చుకుని ఉద్యోగాలు సాధించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, శిక్షణ అందించడంలో ఉప్పల ట్రస్టు ఎల్లప్పుడూ ముందుండే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. ఎస్సైగా నియమితులైన సతీష్ రెడ్డి, హేమలతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నందు అకాడమీ చైర్మన్, మాజీ జెడ్పీటిసి నరసింహ, బుచ్చిబాబు, నరేందర్, వంశీ పాల్గొన్నారు.







### పలు వివాహాల కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన - మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం లో పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి –బిఆర్ఎస్ శ్రేణులు తాజ్ పూర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ గౌడ్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, బిఆర్ఎస్ నాయకులు తుర్కాపూర్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పాల క్రాంతి గౌడ్ గారి సహోదరుడు నవీన్ కుమార్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ భువనగిరి మండల శాఖ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, భువనగిరి నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దాతృత్వంలో ముందుండే వ్యక్తి అనిల్‌రెడ్డి

కల్వకుర్తి ఊర్కొండ నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామంలో చోటుచేసుకున్న దుర్ఘటన స్థానికులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. గ్రామానికి చెందిన జిడ్డు అనిత బలవన్మరణానికి పాల్పడడం గ్రామస్తులను, కుటుంబ సభ్యులను మానసికంగా కలిచివేసింది. ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే, కుటుంబాన్ని పరామర్శించేందుకు రాష్ట్ర నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి తనవంతు సహాయక కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ”5,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు. అనిత మరణం చాలా బాధాకరమైందని, కుటుంబానికి భవిష్యత్తులో కూడా అవసరమైనంత వరకు సహాయం అందిస్తామని భరోసానిచ్చారు. సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అందరూ ఒకరికి ఒకరు అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాషమోని రామంజనేయులు, కాంగ్రెస్ నాయకులు పాతర్ల తిరుపతయ్య, గోరెంక నర్సింహా, ఆవుల శేఖర్, జిడ్డు జంగయ్య, జిడ్డు రమేష్, జిడ్డు కృష్ణయ్య, జిడ్డు మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టులో కార్తీక మాసం వన భోజనాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16 : కార్తీక మాసం అంటే శివకేశవులకు ఇష్టమైన మాసం అని ప్రతీతి, కార్తీక మాసంలో వనభోజనాలు చేయడం హిందూ ధర్మం, ఆధ్యాత్మికతను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని జగిత్యాల పద్మశాలి మహిళా కిట్టి సభ్యులు అన్నారు. కార్తీక మాసం సందర్బంగా జగిత్యాల జిల్లా కొండగట్టు లో వన భోజనాలు జగిత్యాల పద్మశాలి మహిళా కిట్టి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీమానాతి ఉమా, బాలె శోభ రాణి, వనమాల పద్మావతి, రాదలక్ష్మి, అనిత, మహిళలు పాలొగొన్నారు...





## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో జయంతోత్సవాలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16 : జగిత్యాల పట్టణం లోని సూర్య ధన్వంతరి దేవాలయము లో ప్రారంభమైన శ్రీ ధన్వంతరి జయంతోత్సవాలు, శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామి కళ్యాణ మహోత్సవ మొదటి రోజు న నవంబర్ 16 ఆదివారం (భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం ద్వాదశి ఉ.గం. 5.15 ని.ల కు సుప్రభాత సేవ మరియు ధృవమూర్తులకు అభిషేకములు. ఉ.గం.8. సత్సంగ సభ్యుల చే భజన కార్యక్రమం, ఉ.గం. 10–15 ని ల కు విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, రక్షా బంధనం, పంచగవ్య ప్రాశనం, పల్లకి సేవా, హారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ, తరువాత సత్సంగ సభ్యులకు చిరు సన్మానం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్–లత, భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి, ఎల్లమెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారాయణ, పెద్ది శ్రీనివాస్, రత్నాకర్, సాయికృష్ణ, మహేందర్, మదన్, ప్రవీణ్, పులి శ్రీధర్, చెన్నూరి శ్రీధర్, తిరుమల శంకర్, సయ్యద్ రసూల్, జితేందర్, అర్చకులు ప్రణయ్, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేత ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 16( వార్త మిర్రర్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని సర్వేలు గ్రామానికి చెందిన వీరమల్ల వెంకటేష్ వృత్తిరీత్యా (కల్లుబండి) నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు అతని యొక్క ద్విచక్ర వాహనం యాక్సిడెంట్ అవ్వడం వల్ల తన యొక్క కాలు విరిగిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ తక్షణమే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తమై బాధిత కుటుంబానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ చే 30000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ క్రమంలో ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.




## ముందస్తు వ్యాధి నిర్ధారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

ముందస్తు వ్యాధి నిర్ధారణతోనే వైద్య సలహాల మేరకు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చు అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంగడి బజార్ ఆవరణలో ఉచిత షుగర్ నిర్ధారణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో 87 మందికి ఉచితంగా షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 13 మంది ని గుర్తించి షుగర్ వ్యాధి వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి బెక్కెం తిరుపతి, డిసి బత్తిని భూమయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, సాంబారు శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు మోసారపు సంతోష్, ప్రణయ్, గ్రామీణ వైద్యులు భోగ రాము, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చపోతే అసెంబ్లీకి నో ఎంట్రీ

## దువ్వ నవీన్,ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి



సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 16( వార్త మిర్రర్): నారాయణపురం:కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో చూపిన ఉత్సాహం,6 గ్యారెంటీలు అంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చూపాలని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ కోరారు. వృద్ధులకు 4000వరకు పెన్షన్ పెంచుతామని అని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి పేద మహిళకి నెలకి 2,500 అని, అదేవిదంగా గ్యాస్ సీలిండర్ 500కే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మాట తప్పిందన్నారు.ఈ నేపథ్యంలో నవీన్ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా జాడు చలావ్ యాత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర నాయకులు డాక్టర్ అన్సారీ,రాష్ట్ర అడ్వైసర్ కుద్దబుద్దీన్, వీరాస్వామి, శివ, శ్రవణ్,తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్) నవంబర్ 16:: హైదారాబాద్ లోని హస్తినాపురం విశ్వేశరయ్య ఇంజనీర్స్ కాలనీలో నాంపల్లి మండలం మాజీ ఎంపీపీ జడ్పీటీసీ సభ్యులు ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి నూతన గృహ నిర్మాణం చేసి ఆదివారం రోజున గృహ ప్రవేశం నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,మహ్మద్ జమీల్,మహ్మద్ హమీద్ అన్సారీ,ఫరీద్,నయీం, ఈసుబ్, సాధక్,షబ్బీర్, అమర్,రేహాన్, జోయ, నస్రు,మహీన్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో మంత్రుల పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, అదనపు కలెక్టర్ అమిత్





మిర్యాలగూడ నవంబర్:– (వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు పౌర సరఫరాల శాఖ, నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు, భవన నిర్మాణల శాఖ, సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల పర్యటన ఏర్పాట్లనుజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్,సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ మాట్లాడుతూమంత్రులు ఉదయం 9:30 నిమిషాలకు హెలిప్యాడ్ ల్యాండ్ అయిన అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వపల్లి శివారులో శెట్టిపాలెం నుంచి అవంతిపురం వరకు నిర్మిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు.అనంతరం ఈదులగూడ బైపాస్ రోడ్డు సమీపంలో కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన బిల్డింగ్ ప్రారంభిస్తారు.అనంతరం ప్రభుత్వం జూనియర్ కళాశాల అదనంగా నిర్మించిన నూతన భవనం ప్రారంభిస్తారు.అనంతరం పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో 75 కోట్ల 25 లక్షలో నిర్వహిస్తున్న పలు అభివృద్ధి కార్యాక్రమాల శంకుస్థాపన ఫలకాలు ప్రారంభిస్తారు.అనంతరం పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా అన్నప్రసాధ కార్యక్రమం లో పాల్గొంటారు.అనంతరం 12:30 నిమిషాలకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

## బిసి రిజర్వేషన్ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి బలమైన ఆందోళన చేయాలి

### ఎమ్మెల్సీ శంకర్ నాయక్



మిర్యాలగూడ నవంబర్ 16:–వార్త మిర్రర్ వెనుకబడ్డ వర్గాలకు 42శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో రాష్ట్ర ప్రభత్వం కట్టుబడి వున్నదని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గల్లీ నుండి ఢిల్లీలో వరకు బలమైన ఉద్యమాన్ని చేపట్టి ప్రజలను చైతన్యపరిచి రిజర్వేషన్ సాధించుకోవాల్సిన అవసరం బీసీ నాయకులపై ఉందని ఎమ్మెల్సీ, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కోరారు.రిజర్వేషన్ సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బీసీ నాయకులు తిరుమలగిరి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ బీసీ లకు రిజర్వేషన్ పెంపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, మండలిలో తీర్మానం చేసిందని కేంద్రప్రభుత్వానికి బిల్లు కాపీ పంపడం జరిగిందన్నారు. బిల్లు అమలు పరచకుండా గవర్నర్ వద్ద బిల్లును పెండింగ్ లో పెట్టించింది కేంద్ర ప్రభుత్వమన్నారు. ప్రతి బీసీ బిడ్డ బిల్లు అమలు కోసం ఉద్యమం చేపట్టి బీజేపీ నాయకులపై ఒత్తిడి తేవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బిల్లు ఆమోదం పొందే వరకు బీసీ నాయకులు సమరశీల పోరాటాలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్య యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ రెండు నాలకల దొరణితో బీసీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ జనాభా దమాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ పెంచాలన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు పరిచే విషయంలో ఏర్పడని ఆటంకం బీసీ రిజర్వేషన్లు అమలుపరిచే విషయంలో ఆటంక పరచడం తగదన్నారు. రిజర్వేషన్ అమలు పరిచే వరకు ఉద్యమం ఆగదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పెంచే విషయంలో తగిన చర్యలు తీసుకోకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి




కల్వకుర్తి నవంబర్ 16 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన దీక్ష లో బీసీ నాయకులు మాట్లాడుతూ.. రిజర్వేషన్ అనేది బీసీల హక్కు చట్ట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎలక్షన్ కు పోవాలి.రాష్ట ముఖ్యమంత్రి అల్ పార్టీ నాయకులను ప్రధానమంత్రి వద్దకు తీసుకొని పోవాలని వక్తలు పిలుపునిచ్చారు.ప్రజా ఉద్యమాల ద్వారానే బీసీ లకు న్యాయం జరుగుతుందని పొలుసటీన్ కాంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్ అన్నారు.కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేయవలిసిన విధంగా అన్ని చేసింది బీజేపీ పార్లమెంట్ లో మాత్రమే చట్టం చేసి 9 షెడ్యూల్ పెట్టాలి అన్నారు.బీసీ జాక్ కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సీఎంకి బీసీ లకు న్యాయం చేసే ఇష్టం లేదు ఉంటే మంత్రి పదవులలో మరియు కార్పొరేషన్ పదవుల్లో అది విధంగా బడ్జెట్ నిధులు కేటాయించి బీసీ లకు న్యాయం చేసేవాడు.కార్మిక నాయకుడు మణికంఠ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ కలిపించక పోతే రాష్టం అగ్ని గుండం అవుతుంది అన్నారు. ఈ కార్య క్రమంలో కల్వకుర్తి బీసీ జాక్ నాయకులు సదానందం, రాజేందర్,కునుగుల జంగయ్య,విద్యార్థి సంఘం నాయకుడు భాస్కర్ ప్రజాపతి, జాగృతి నాయకుడు దారమోని గణేష్,బీసీ మహా సభ నాయకుడు అనిల్, దతితరులు పాల్గొన్నారు

## అధికార కాంగ్రెస్ పార్టీకి బీ టీం గా మారిన జాగృతి అధ్యక్షురాలు కవితకు హరీష్ రావు గురించి మాట్లాడే అర్హత లేదు

**హరీష్ రావు పై కవిత చేస్తున్న ఆరోపణలు ఇకనైనా మానుకోకుంటే తగిన మూల్యం తప్పదు**

**కవితను హెచ్చరించిన బీఆర్ఎస్ నేత మాధవరం నరసింహారావు**



ఎల్బీనగర్ 16 నవంబర్ అధికార కాంగ్రెస్ పార్టీకి బీ టీమ్ గా వ్యవహరిస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు నిత్యం పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీష్ రావుని విమర్శించే నైతిక హక్కు లేదని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ యువజన విభాగం మాజీ అధ్యక్షుడు మాధవరం నరసింహారావు హెచ్చరించారు. ఆదివారం బి.యన్.రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరసింహారావు మాట్లాడుతూ పదేళ్ల పాటు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను చేసిన అక్రమాలు, అవినీతిపై తాము కూడా మాట్లాడాల్సి వస్తుందని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ పార్టీలో కార్యకర్తలు పని చేస్తున్నారంటే అది హరీష్ రావు యొక్క వ్యవహార శైలి తో పాటు కార్యకర్తలకు అందు బాటులో ఉంటున్నాడు కాబట్టే పార్టీ పటిష్టంగా ఉందని గుర్తు చేశారు. కవిత ఎంపీగా ఓడిపోవడంతో పాటు ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో జైలు పాలు కావడం కారణంగానే తెలంగాణలో టిఆర్ఎస్ బలహీనపడిన మాట వాస్తవం కాదా..? అని ఆయన ప్రశ్నించారు. పార్టీ ఆవిర్భావం నుండి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు ఎలాంటి పని అప్పజెప్పిన క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తున్న హరీష్ రావు పై కవిత విమర్శలు చేయడం ఆశ్చర్యంగా ఉందని నరసింహారావు అన్నారు. ఇప్పటికైనా కవిత హరీష్ రావు పై చేస్తున్న నిరాధారణ ఆరోపణలు మానుకోకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని నరసింహారావు హెచ్చరించారు. హరీష్ రావు పై కవిత చేస్తున్న ఆరోపణల పట్ల రాష్ట్ర ప్రజలు సూర్యునిపై ఉమ్మేస్తున్నట్లు గా కవిత ఆరోపణలు ఉన్నాయని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజలు కవితను పూర్తిగా మరచిపోయారని, హైలెట్ కావడానికి హరీష్ రావు పైన కవిత ఆరోపణలు చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యూత్ మాజీ అధ్యక్షులు మాధవరం నరసింహారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ రెడ్డి ఆదిత్య రెడ్డి, పేర్వాల శ్యాంసుందర్ రెడ్డి, యూసుఫ్ బాయ్, మురళి రజక, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మేటి చందాపూర్( కొట్టాల) ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**ఉన్నత విద్యను అభ్యసించి ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలి కల్లెట్ల అరుణ్ సాగర్**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నల్లగొండ జిల్లా మర్రిగూడెం మండలం మేటిచందాపూర్( కొట్టాల) గ్రామంలో సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా మరియు లాయిడ్స్ టెక్నాలజీస్ సహకారంతో కొట్టాలలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల లకి వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు ,నోట్ పుస్తకాలు ,స్టేషనరీ అందజేయడం జరిగింది.. ఈ సందర్భంగా యూత్ ఫర్ సేవా హైదరాబాద్ కళాశాలల సమన్వయకర్త కల్లెట్ల అరుణ్ సాగర్ మాట్లాడుతూ ఇటువంటి అవకాశాలు వినియోగించుకొని ఉన్నత విద్యను అభ్యసించి యువకులు విద్యావంతులు కావాలని సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కల్లెట్ల లింగయ్య సాగర్ గంట శీను సాగర్ ,కొలుగూరి ప్రవీణ్ సాగర్,లపంగి మధు, లక్ష్మణ్ , గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## సెలవు రోజు పాఠశాల నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్య తీసుకోవాలి

మిర్యాలగూడ, నవంబర్ 16:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో ఆదివారం సెలవు రోజు అయినా కూడా పాఠశాలను నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ముడవత్ జగన్ నాయక్ అన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్న విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తూ ఆదివారం సెలవు దినమైన వారు విద్యార్థులకు తరగతులు నడుపుతు విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్న పరిస్థితి ఉందనీ తక్షణమే శ్రీ చైతన్య పాఠశాల పై విద్యాధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ డివిజన్ కమిటీ సభ్యులు బన్నీ వెంకటేష్ సుభాష్ కిరణ్ హేమంత్ తరుణ్ పాల్గొన్నారు.



## జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా పాత్రికేయులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 16

జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా జగిత్యాల లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో దేవాలయ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న ఆధ్వర్యంలో వార్త మిర్రర్ రిపోర్టర్ తిరుమల శంకర్, ఇంద్రప్రభ రిపోర్టర్ సయ్యద్ రసూల్ లకు శ్రీ ధన్వ%శీ%తరి ఆరోగ్య దీపిక పుస్తకం ను బహుకరించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో వోడ్నాల శ్రీనివాస్-లత, భారతాల సాగర్, వడ్లగట్ల శంకర్, వడ్లగట్ల గోపి, ఎల్లమెల్లి సత్యనారాయణ, రాజేష్, సత్యనారాయణ, పెద్ది శ్రీనివాస్, రత్నాకర్, సాయికృష్ణ, మహేందర్, మదన్, ప్రవీణ్, పులి శ్రీధర్, చెన్నూరి శ్రీధర్, జితేందర్, అర్చకులు ప్రణయ్, నరేష్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 16( వార్త మిర్రర్): నారాయణపురం మండల కేంద్రానికి చెందిన శికిలమెట్ల బిక్షపతి- ప్రశాంతి దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమనికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో వీరమల్ల ఓంకార్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, శికిల మెట్ల యాదగిరి, సాయి పాల్గొన్నారు.

## తార్నాక ఐనోన్ చర్చ్ ఆధ్వర్యంలో కృప పండుగలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16... తార్నాక విజయ డైరీ సమీపంలో ఉన్న ఐ నోన్ చర్చ్ ఆధ్వర్యంలో ఏఎన్ఆర్ గార్డన్ లో గత నాలుగు రోజులుగా జరిగిన కృప పండుగలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా అయినోన్ మినిస్ట్రీస్ సీనియర్ పాస్టర్స్అండ్ వ్యవస్థాపకులు రెవరెండ్ ఆర్ విలియం కేరి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కృప పండుగ ( గ్రేస్ ఫెస్టివల్) వేడుకల సందర్భంగా పలువురు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.




## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవం

మిర్యాలగూడ, నవంబర్ 16:- (వార్త మిర్రర్) బాధ్యతాయుతమైన ప్రెస్ అనేది ఎల్లప్పుడూ సమాజంలో స్వేచ్ఛాయుతంగానే ఉండాలని కోరుకుంటున్నట్టు జనయేత్రి ఫౌండేషన్ స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పత్రిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఫౌండేషన్ చేసే ప్రతీ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ,..ప్రజలను సేవా మార్గంలో నడిపించడానికి సహకరిస్తూ మాలాంటి మనలాంటి ఎందరినో సామాజిక సేవకులుగా ప్రోత్సహిస్తూ నిత్యం ప్రజలను చైతన్యం చేస్తున్న పాత్రికేయులకు పత్రికా దినోత్సవం సం దర్భం గా శుభాకాంక్షలు తెలుపుతూ ఆదివారం రాత్రి జనయేత్రి ఫౌండేషన్ కార్యా లయం లో ప్రింట్ ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అన్న ప్రసాద వితరణ..

### పెళ్లి రోజు జరుపుకుంటున్న ఉష్కాగుల వెంకటేగౌడ్ కావ్య దంపతులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అన్న ప్రసాద వితరణ ను ఉష్కాగుల వెంకటేగౌడ్ కావ్య దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని వారి మణి కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వాదం తీసుకున్నారు. అన్నప్రసాద వితరణ దాతలు మాట్లాడుతూ ఈ ప్రకృతిని సృష్టించిన భగవంతుడు ఎంతో గొప్పవాడు భగవంతుడు చూస్తలేడు అని మానవ జన్మలో మనం ఎన్నో తప్పులు చేస్తుంటాము మనలను నడిపిస్తున్నదే ఆ భగవంతుడని మర్చిపోతున్నాం ఏదో ఒక రోజు ఆ భగవంతుడు మన చేసిన తప్పులకు ప్రతిఫలం తప్పక చూపిస్తాడు అందువలనే మనం దైవం మార్గంలో నడుస్తూ మంచిని స్వీకరిస్తూ చెడును ద్వేషిస్తూ మంచి మార్గంలో నడవాలని దైవ సేవతో పాటు మానవసేవ చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్న వితరణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్, చెవగొని మహేష్ గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, స్వాములు మార్గం శేఖర్ యాదవ్, అందొజు సన్నిధ్ చారి, పోల్డాస్ రాజు,చెరుకు రాము గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగొని గణేష్ గౌడ్, బందరపు శివగౌడ్, చెరుకు చైతన్న,తోర్పునూరి సాయి,సాయిలుగౌడ్, శివ ప్రసాద్ గౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్,కల్యాణ్ స్వామి, ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి,ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ అయ్యప్ప దేవాలయంలో అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### అయ్యప్ప మాలధారణ వేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. అన్న ప్రసాద వితరణ దాతలు చెవగొని వెంకటేష్ గౌడ్ దంపతులు కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు జరుపుకుంటున్న చిన్నారి భవ్య శ్రీ మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలాధారణ చేసిన భక్తులు అదృష్టవంతులు అయ్యప్ప మాలధారణ అందరూ వల్ల అయ్యే పని కాదు స్వామివారి దయవల్ల మీరందరూ అయ్యప్ప మాల వేసి ఇక్కడ దేవాలయంలో ఉంటున్నారంటే ఇక్కడ సాక్షాత్తు శబరిమల నుండి అయ్యప్ప వచ్చి చౌటుప్పల్ లో ఉన్నట్లే అనిపిస్తాది అయ్యప్పలకు అన్నప్రసాద వితరణ చేయడం గొప్ప సంకల్పంతో చేసే పని స్వామివారికి అన్న ప్రసాద వితరణ చేసి భక్తులు ప్రతి ఒక్కరు అయ్యప్ప స్వామి వారి అనుగ్రహం పొంది ఈ చౌటుప్పల్ పట్టణం దినదిన అభివృద్ధి చెంది ఆ అయ్యప్ప దీవాన్లు ఈ చౌటుప్పల పట్టణంపై మరియు ఈ ప్రాంతం పైన ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నాను ఈరోజు అన్న ప్రసాద వితరణ చేసిన భక్తులకు స్వామివారి అండదండలు ఎల్లప్పుడు ఉండి సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో భగవంతుడు కల్పించాలని కోరుకుంటున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్, బొబ్బిళ్ళ మురళి గురుస్వామి వ్యవస్థాపక అధ్యక్షులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ స్వామి ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నరసింహ గౌడ్,మోగుదాల రమేష్ గౌడ్, కంచరకుంట్ల వెంకటరెడ్డి గురుస్వామి, చింతల సాయిలు,అంతటి రాము గౌడ్, వెల్గ రాజశేఖర్ రెడ్డి గుండు మల్లయ్య గౌడ్, తిరుపతి రవీందర్, బాబా షరీఫ్,ఎస్.కె జానిబాబు,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, పెద్దగోని రమేష్ గౌడ్, చెనగోనిఅంజయ్య గౌడ్,బత్తుల శ్రీశైలం గౌడ్ మంచి కంటి భాస్కర్, సోమవరపు సత్తయ్య, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,గుజ్జుల రవీందర్ రెడ్డి బోడిగే బాలకృష్ణ గౌడ్, పస్తం గంగా రాములు గుర్రం వెంకటేశం, తూర్పాటి శంకర్ గురుస్వామి, సుక్క సుదర్శన్ స్వామి, గుత్తికొండ సుధీర్, మోపర్తి దేగేశ్వరరావు, కిలారి వెంకటరమణ, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి గారు అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16 : చౌటుప్పల్ మండలం వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప స్వాములు,భక్తుల సౌకర్యార్థం గుడి డెవలప్మెంట్ దృష్టిలో ఉంచుకొని చౌటుప్పల్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన సొంత నిధులతో బోరు వేయించడం జరిగింది. దేవాలయం ముందు షెడ్డుకు విరాళంగా ధనరూపేన సహాయ సహకారాలు అందించినందుకు దేవాలయ కమిటీ అధ్యక్షులు నాగిళ్ల రామచంద్రం సభ్యులు కలిసి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,కోశాధికారి ఎలుక రాజు నాగరాజు, ఉపాధ్యక్షులు ఉష్కాగుల శ్రీనివాస్ గౌడ్,తోర్పునూరి నరసింహ గౌడ్, గట్టు పవన్ నకిరేకంటి శ్రీశైలం,చెవగోని మహేష్ గౌడ్,ఉదరి యాదయ్య,జక్కర్తి శేఖర్,ఉదరి మారయ్య,దేవాలయ గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్,సలహాదారులు అన్నమోని గోవిందరాజు, ఆలయ ప్రధానర్చకులు బ్రహ్మశ్రీ,పి,సంతోష్ కుమార్ శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు..

# కుదిరాం మెమోరియల్ కంపాస్ ట్రస్ట్ చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### వైద్య శిబిరానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రర్‌రావు, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి




సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 16.... 16 ....మధుమేహం నియంత్రణ, నిరోదం పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న కుదిరాం మెమోరియల్ కంపాస్ ట్రస్ట్ సేవలు ఎంతో గొప్పవని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కుదిర%శీ% మెమోరియల్ డయాబెటిక్ కంపాస్ ట్రస్ట్ అండ్ కందర్ డయాబెటీస్ సెంటర్ డా. దిలీప్ కుమార్ కందర్ ఆధ్వర్యంలో ప్రపంచ డయాబెటిస్ దినం సందర్భంగా తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో ఆదివారం ఉచిత మెగా డయాబెటిక్ హెల్త్ అండ్ ఒబెసిటీ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి మనిషి జీవన విధానం, ఆహారంలో వచ్చిన మార్పులే దీర్ఘకాలిక వ్యాధులకు కారణం అన్నారు. అంతకు ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, కంటెస్టడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి హాజరై ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని డా. దిలిప్ కుమార్ ను అభినందించి ఇలాంటి కార్యక్రమాలు పేదలకు ఎంతో మేలు జరుగుతాయన్నారు. అనంతరం కందర్ దయాబెటీస్ సెంటర్ డా. దిలీప్ కుమార్ కందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలతో పాటు నగరాల్లో 15 సంవత్సరాలుగా సేలందిస్తున్నామన్నారు. ఈ ఒక్క రోజే సుమారు 800 మందికి సేవలందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. దయాబెటిస్, ఒబెసిటీ స్క్రీనింగ్, వైద్య సలహా, జీవనశైలి, ఆహార సంబంధి సూచనలు, మానసిక ఒత్తిడి నిర్వహణ సహాయం వంటి సమగ్ర సేవలు అందించారు. ఆరోగ్యవ్రమైన, మానసిక, సామాజిక అంశాలనూ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించడమే తమ లక్ష్యం అన్నారు. సమాజ సేవకు అంకితభావంతో తెలంగాణ వ్యాప్తంగా నెలకు ఒకసారి ఉచిత క్యాంపులు నిర్వహిస్తూ వస్తున్నామని, ప్రజలకు తాము నిరంతరం వెళ్లి స్క్రీ నింగ్, ఆరోగ్య విద్యను అందిస్తున్నామని చెప్పారు. దీని వలన గ్రామాణ ప్రజలు కూడా సముచిత డయాబెటిస్ సంరక్షణ పొందుతున్నారని చెప్పారు. డయాబెటిస్ ను కేవలం రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడం అని మాత్రమే చూడాల్సిన అవసరం లేదని శారీరక, మానసిక, భావోద్వేగ సంకల్పాలను కూడా పరిగణలోకి తీసుకొని సంపూర్ణ రీతిలో రోగిని సం రక్షిం చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సరికొత్త అవగా హన, ముందస్తు నిరోధక చర్యలు, నిత్య జీవన విధానం లో మార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మోహన్ రావు, ఆర్ఎస్ఎస్ఐ తెలంగాణ దాష్టర్ డా. ఉదయ్ లాల్, మోనాలిసా, బధూరి, రాంమోహన్ రెడ్డి, శోభకర రావు, ప్రొ. కూన అవర్ణ, ప్రొ. మహ్మద్ రియాజ్, డా. శివ ధర్, డా. కిరణ్ బండ, డా. సురేష్ కుమార్, డా. వరప్ర సాద్, డా. వంశీ కృష్ణ, డా. కృష్ణారావు, జస్మంత్ పటేల్, బిజేపీ నాయకులు పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, అసె ంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, బండ శివా రెడ్డి, మల్లి కంటి వీరన్న, తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల నిర్లక్ష్యం... తృటిలో తప్పిన ప్రమాదం

### ప్రజల అవస్థలను పట్టించుకోని ప్రభుత్వ పాలకులు- ఆర్ అండ్ బి అధికారులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 16చౌటుప్పల్ వలిగొండ రోడ్డు నిత్యం వాహనాల రద్దీతో ఉండే ప్రాంతం వలిగొండ రోడ్డు లో నిత్యం ఇక్కడ చోట ప్రమాదాల జరుగుతున్నాయి. ఈ రోడ్డులో వాహ నాల వెనుక పోతుంటే దుమ్ము ధూళి విపరీతంగా వస్తుంది. ఈ దుమ్ము ధూళి లో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడతలేవు రోడ్డు వేయ కుండా గత కొన్ని నెలలుగా నిర్లక్ష్యానికి వదిలేశారు, కంకర తేలడంతో టు వీలర్ వాహనదారులకు దారి నరకంగా మారింది. అధికంగా బస్సులు రావడం, స్కూల్ బస్సులు, కోర్టుకు వచ్చే ఫోర్ వీలర్ వాహ నాలు అధికంగా తిరిగే ప్రాంతం, నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయినా ప్రభుత్వ పాలకులు,ఆర్ అండ్ బి అధికారులు ప్రజల అవస్థలను పట్టించుకోకపోవడం విడ్డూరం అని అంటున్నారు..